విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 08, జనవరి 2022

ఆధార్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీస్, కాల్వగడ్డ ఆధార్ కేంద్రములను శనివారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆధార్ కార్డులోని సవరణలు, అప్డేట్ చేసుకోవాలన్నారు. ఆధార్ కేంద్రాలలో ఆధార్ తీయించుకోవడానికి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుసుము తీసుకోవాలని, అధిక రుసుము వసూలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. పట్టణములోని 30 వార్డు సచివాలయాలలో సదరం స్లాట్స్ ఓపెన్ కాబడినవి. కావున దివ్యాంగులు స్లాట్ బుకింగ్ కొరకు వార్డు సచివాల యాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది.

విద్యా కమిటీ చైర్మన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని జయపురం ప్రాథమిక పాఠశాల

విద్యా కమిటీ చైర్మన్ ఓబులపతి మృతికి సంతాపంగా కొర్రకోడు హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పెద్దక్క, వైస్ చైర్మన్ బి. గోపాల్, ఉపాధ్యాయులు చంద్రమౌళీశ్వర, ఆదినారాయణ, రాధిక, ఆదిలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో నూతనంగా

నిర్మిస్తున్న కొల్లాపురమ్మ దేవి ఆలయ నిర్మాణానికి శనివారం నేమకల్లు గ్రామంలో గ్రామ పెద్దలకు రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆంజనేయస్వామి ఆలయంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పరమేశ్వర, స్కూల్ కమిటీ చైర్మన్ మహేంద్ర, ఎంపిటిసి చిక్కన్న, శాంతయ్య, అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజనేయులు, మల్లప్ప, ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పెంచలపాడు, గడేకల్లు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి రెండు చోట్ల పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. 18 నంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 4,12,220 రూపాయల నగదుతో పాటు 3బాక్సులు(90ఎంఎల్) కర్ణాటక మద్యం ను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని ఉరవకొండ గ్రామీణ సిఐ బి. శేఖర్, విడపనకల్లు ఇన్చార్జి ఎస్ఐ టిపి. వెంకటస్వామి తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో ఏకకాలంలో రెండు చోట్ల దాడులు నిర్వహించామన్నారు. పెంచలపాడులో నలుగురు వ్యక్తులు అరెస్టు చేసి నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, గడేకల్ లో 14 మందిని అరెస్టు చేసి నదులతో పాటు కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ అనంత రాముడు , వైస్ చైర్మన్ రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలుగు వారు ఎంతో వైభవంగా జరుపు కునే పండుగలలో సంక్రాంతి ఒకటని, ఇది తెలుగుదనానికి ప్రతీక అయిన పర్వం అని పేర్కొన్నారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో చిన్నారుల వేషధారణలు, డూడూ బసవన్నల చేత సన్నాయి మేళం, గంగిరెద్దుల ద్వారా సీతారాముల కళ్యాణం, తెలుగుదనం ఉట్టిపడేలా కోలాట నృత్యం, గొబ్బెమ్మ పాటలకు పిల్లలు లయబద్ధంగా నృత్యం చేశారు. పిల్లలు గాలిపటాలను ఎగరవేయటం వంటి కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. అనంతరం చైర్మన్ దంపతులు పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఏఓ నరసింహారావు, ప్రిన్సిపల్ డాక్టర్ నలిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళాకారులకు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: మేజర్ గ్రామ పంచాయతీలో డప్పు, చర్మ కళాకారులకు నూతనంగా మంజూరు అయిన 'వైస్సార్ పింఛన్లను శనివారం సర్పంచ్ మీనుగా లలిత, పంపిణీ చేశారు. పింఛన్లు మంజూరు కావడం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌస్ సాహెబ్, సచివాలయం 2 కార్యదర్శి యుగంధర్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బసవరాజు సచివాలయ సిబ్బంది, వలంటీరు పాల్గొన్నారు.

నూతన ఫించన్లు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని వసగుడ్డం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు శనివారం ఎంపీటీసీ సభ్యుడు శివలింగప్ప ఆధ్వర్యంలో గ్రామంలో 10 మంది లబ్ధిదారులకు నూతన ఫించన్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగ కొనసాగుతుందని, కొత్త సంవత్సరంతో పాటే రాష్ట్రంలో పింఛన్ వారోత్సవాలు మొదలయ్యాయన్నారు. ఇప్పటి వరకు ప్రతి నెలా రూ.2,500 చొప్పున అందుకుంటున్న పింఛను డబ్బులు ఈనెల నుంచి ప్రతి నెలా రూ.2,750 చొప్పున అందిస్తున్నామన్నారు. వైసిపి నాయకులు హెచ్ కె, హనుమంత, చిక్కన్న, నాగరాజు, మంజునాథ్, టికరాజు, యు.హనుమంత, గౌనప్ప, పరమేశ్వర, మైలారింగ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో ప్రభుత్వం చేత నిర్మించబడు తున్న సజ్జలదిన్నె లేఅవుట్ ఒకటి, రెండు గృహ నిర్మాణాలను శనివారము మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, హౌసింగ్ డిఇ సుబ్బరాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా జగనన్న ఇండ్లు పథకంలో భాగంగా మూడవ ఆప్షన్ ఇండ్ల నిర్మాణములు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. అలాగే ఉగాది పండుగ నాటికి 742 ఇండ్లు పూర్తి చేయించాలని రోజు వారి టార్గెట్ లు పూర్తి చేసి సకాలంలో ఇండ్ల నిర్మాణము పూర్తి చేయాలని వార్డు అమినిటి సెక్రటరీలను ఆదేశించడమైనది.తమ ఇండ్ల నిర్మాణాలను పూర్తీ చేయిం చుకోవాలని లబ్ధిదారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఏఈ. సంధ్యా, వార్డు అమినిటి సెక్రటరీలు పాల్గొనారు.

చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏపి లోని చేనేత కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని కామ్రేడ్

నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో శనివారం రాష్ట్ర చేనేత కార్మిక సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీపీఐ నాయకులు విడుదల చేశారు.చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకుడు న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యుడు రాజారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను పాలక ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన 5 శాతం జీఎస్టీ ని తొలగించాలని, వారికి కేటాయించిన రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా పేదరికం అనుభవిస్తున్న చేనేత కుటుంబానికి 3 సెంట్ల స్థలంలో ప్రభుత్వమే పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. చేనేతలకు హెల్త్ స్కీమ్, మహాత్మ బుంకర్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు,ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,నాయకులు బంగారు బాష, వసంత్, చేనేత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, మల్లికార్జున, ఎర్రిస్వామి, మధు, వెంకటరాముడు, రమేష్, ఉమాపతి, శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గంలో విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో 42 అంగన్వాడీ

సొంతభవనాల నిర్మాణానికి ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి కృషిచేసి మంజూరు చేయించడంతో నియోజకవర్గంలోనే పలు గ్రామాలకు చెందిన అంగన్వాడీ ఉద్యోగులు శనివారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ నివాసంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అనేక సంవత్సరాలుగా అంగన్వాడీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులకి గురయ్యామని, సొంత భవనాలు మంజూరు కావడం ఇందుకు ఎమ్మెల్సీ కృషి చేయడం అర్షనీయమని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 64 సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌ని కోరడంతో ఆమె వెంటనే స్పందించి 42 భవనాల నిర్మాణానికి అనుమతులను మంజూరు చేయించిందని త్వరలోనే మరో 22 భవనాలు నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, ఉద్యోగులు జయలక్ష్మి మహేశ్వరి, మునెమ్మ, సువర్ణ, ఈరమ్మ వీరితో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-విడపనకలు: మండల పరిధిలోని పాల్తూరు, హావలిగి, ఉండబండ గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతు లు పీఎం కిసాన్, ఈ కేవైసీ పెండింగ్ రైతుల జాబితా సుమారు 4320 ఉన్నారని, వారు ఈ కేవైసీ చేయించి పిఎం కిసాన్ వర్తింపజేసే విధంగా చూడాలని, అదేవిధంగా ప్రస్తుత రబీ సీజన్లో మండల వ్యాప్తంగా శేనగ పంట 20వేల ఎకరాలు సాగు చేశారు. కాబట్టి ఈక్రాప్ బుకింగ్ వారంలోపు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఏంఈఓ రాఘ వేంద్ర, విఏఏ లక్ష్మణ, మెరీ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురానికి చెందిన రేవతి సీడ్స్ ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు నాసిరకం కంది

విత్తనాలను అంటగట్టి తమను నిలువునా మోసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఉరవకొండ మండలం వై.రాంపురం గ్రామానికి చెందిన రైతులు స్థానిక వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. వీరికి మద్దతుగా జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం అనంతపురంలోని రేవతి ఫర్టిలైజర్ షాప్ లో 20 మంది రైతులు కందులు కొనుగోలు చేసి 80 ఎకరాలలో సాగు చేశారని. అయితే ఆరు మాసాలు సమయం అయినప్పటికీ కంది పూత గాని కాయ కానీ రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని 20 మంది రైతులు వ్యవసాయ అధికారులకు విన్నవించుకున్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్దేహాళ్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనహాల్ వైద్యాధికారి మహేశ్వరి తెలిపారు. శనివారం మండలంలోని ఉద్దెహాళ్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం 104 వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ యుగంధర్, జైనబి, నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా వర్కర్లు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి పాల్గొన్నారు.

లింగ వివక్షిత నిర్మూలన పై అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొలగణహళ్లి గ్రామంలో శనివారం డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు, వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ , కలిసి కౌమార (కిసోరా)ఆరోగ్యం , గర్భస్థ సమయంలో శిశు లింగ నిర్ధారణ ,పిసి పియందిటి చట్టం పై ప్రజలకు ,డ్వాక్రా మహిళలకు, గర్భవతులకు అవగా హన కల్పించటం జరిగింది. 11సం నుండి 19సం వరకు కిషోర్ బాలికలు శారీరక దృఢత్వం ఉండ దని, మానసికంగా పరిపక్వత ఉండదని, బాల్య వివాహాల వలన మాతృ మరణాలు, అంగవైకల్యం శిశు జననం జరుగుతుందన్నారు. వెలుగు సిసి ఖాజన్న, హెల్త్ అసిస్టెంట్ వెంకట రమణ, ఏఎన్ఎం బాలనాగమ్మ, అనిమెటర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ శివ మ్మ,ఆశ గిరిజమ్మ పాల్గొన్నారు.

6వ వార్డులో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని 6 వ వార్డ్ లో సంక్రాంతి పండగ సందర్భంగా శనివారం కౌన్సిలర్ దర్గా చెన్నమ్మ, రామాంజనేయులు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 6 వ వార్డు నుండి దాదాపుగా 35 మంది మహిళలు పాల్గొన్నారు.గంట సమయంలో ముగ్గులు వేసి కలర్లు నింపడంలో భాగంగా మొదటి ప్రైజ్ కళ్యాణి రెండో బహుమతి లక్ష్మి మూడో బహుమతి సుమాంజలి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు సువర్ణమ్మ,జబీనా,గీత,6వ వార్డ్ వైసిపి ఇంచార్జ్ నాయుడు,జిన్నె మస్తాన్ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచేంత వరకు పోరాటం ఆగదు

ఉపాధి హామీని రక్షించుకుందాం

గ్రామీణ ప్రాంతాల్లో సంఘాన్ని బలోపేతం చేద్దాం

వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు భూములు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిగులు భూములు పంపిణీ చేసేంత వరకు భూ పోరాటం ఆగదని సీపీఐ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ సంయుక్తంగా పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం రాయలసీమ జిల్లాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జెల్లి విల్సన్, ఆవుల శేఖర్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోళ్లకు భూములు పంచేంతవరకు భూపోరాటాలు ఆగవన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రభుత్వ భూములు బలమున్నోడికే దక్కుతున్నాయని సెంటు భూమి కూడా దక్కడం లేదని ఏకరువు పెట్టారు. కష్టించి పనిచేసే శ్రమజీవులకు భూములు పంచాలంటే ప్రభుత్వలకు మనసు రావడం లేదని విమర్శించారు.నిరుపేదలకు భూములు దక్కలంటే పోరాటాలే శరణ్యమన్నారు. ఉపాధి హామీని రక్షించుకోవడానికి ఎప్పటికప్పుడు ఉద్యమాలు

చేపట్టాలన్నారు.ఉపాధి హామీ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతిప్రేమ చూపిస్తోందన్నారు.జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఒక్కో కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘాన్ని గ్రామాల్లో బలోపేతం చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులను కూడగట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి కేశవ రెడ్డి, నాయకుడు పెద్దయ్య, కడప జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పుట్టపర్తి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి గంగాధర్, కర్నూలు జిల్లా కార్యదర్శి యమ్ నబిరసూల్,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పందుగొలా మణి, కార్యదర్శి క్రిష్టప్ప, చెన్నయ్య,జిల్లా నాయకులు నాగమణి, సూర్యనారాయణ, అంజి, నాగరాజు, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీపీఐ అనుబంధం అఖిలభారత యువజన సమాఖ్య 2023 కొత్త

క్యాలండర్ ను జిల్లా ఎస్పి ఫకీరప్ప శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత సామాజిక దృక్పథం తో పాటుపడాలని. సూచించారు. ఉన్నతమైన ఆలోచనలతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అలాంటి యువత దేశానికి స్ఫూర్తిదాయకమన్నారు. విద్య తమ భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని వ్యసనాలకు బానిస కాకుండా ఆదర్శవంతమైన భవిత పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్, సంతోష్ కుమార్,సహాయ కార్యదర్శి రాకెట్ల రాము, ఉపాధ్యక్షుడు దేవేంద్ర నాయకులు మోహన్ కృష్ణ, ధనంజయ,లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ భారత్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర-గుంతకల్లు : విజయవాడలోని జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో శనివారం గుంతకల్లు నియోజవర్గం ఇంచార్జ్ గౌసియా ఆధ్వర్యంలో 500 మంది వైసిపి, టిడిపి, జనసేన పార్టీలలో నుండి జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ సమక్షంలో ఆ పార్టీలోకి చేరారు.అనంతరం జడ శ్రావణ్ కుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమస్యల లో ఉన్న ప్రజలకు నిరంతరం పోరాడేందుకు జై భీమ్ భారత్ పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని జి.కొట్టాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు త్రిష్ణా బన్సాలి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ సురేష్ కుమార్ విధ్యార్థులకు ఉచిత చికిత్స అందించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్నర్ విల్ క్లబ్ కార్యదర్శి మనోప్రియ, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు,విధ్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని పులుగుట్టపల్లి గ్రామంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర

గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశాడని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు టిడిపి తోనే సాధ్యమని తెలిపారు అనేక వాటిపై ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నరని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్,టిడిపి సీనియర్ నాయకులు కేసి హరి,మాజి ఎంపిపి ప్రతాప్ నాయుడు, కసాపురం రంజాన్, బందా నవాజ్,చికెన్ జగన్ ,వాల్మికి రాము,కురుబ శివన్న,కురబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య దేవాలయం అభివృద్ధిపై వివాదాస్పదం

పోలీసుల సమక్షంలోనే రెండు వర్గాలు వాగ్వాదం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలం బూదగవి గ్రామంలో వెలసిన సూర్య దేవాలయం అభివృద్ధి విషయంపై గ్రామంలో రెండు వర్గాల మధ్య వివాదాస్పదం నే లుకొని పోలీసులు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలోనే రెండు వర్గాలు వాగ్వాదం చేసుకున్నారు. శనివారం గ్రామంలోనే సూర్య దేవాలయం ఆవరణలో ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశంపై మరియు ఫిబ్రవరి నెలలో జరిగే రథసప్తమి వేడుకలు గురించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరవకొండ ఎస్సై వెంకటస్వామి మాట్లాడుతూ సూర్య దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలో విలీనం అయిందని, దేవాలయంలో జరిగే కార్యక్రమాలు అన్నీ కూడా వారి ఆధ్వర్యంలోనే జరుగుతాయని, గ్రామస్తులు అందరూ కూడా దీనికి సహకరించాలని తెలిపారు. అయితే గ్రామంలో కొంతమంది మా గ్రామంలో వెలిసిన దేవాలయం మేమే అభివృద్ధి చేసుకుంటామని, గ్రామస్తుల యొక్క తీర్మానం అనుమతి లేకుండా దేవదాయ శాఖలోకి ఎందుకు విలీనం చేశారని ప్రశ్నించారు. దీంతో గ్రామంలోని ఇరువర్గాలు ఒక వర్గం దేవదాయ శాఖ పరిధిలో ఉండాలని, మరో వర్గం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని తీవ్ర స్థాయిలో వాగ్వాదానికి దిగారు. సీఐ హరినాథ్, ఎస్సై వెంకటస్వామి జోక్యం చేసుకొని దేవాలయ విషయంలో ఇరువర్గాలు ఘర్షణలు దిగడం మంచిది కాదని, దేవదాయ శాఖ మరియు గ్రామస్తులు సమన్వయంతో రథసప్తమి వేడుకలను జరుపుకోవాలని తెలిపారు. రథసప్తమి తర్వాత ఈ సమస్యకు పరిష్కారం చేసుకుందామని, త్వరలో జరిగే రథసప్తమి వేడుకలు శాంతియుతంగా దేవాదాయ శాఖ గ్రామస్తులు సమన్వయంతో చేసుకోవాలని తెలిపారు. దీంతో కొంతమంది దేవాదాయ శాఖ పరిధిలో జరుపుకోవడం తనకి ఇష్టం లేదంటూ వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రామ తులసి, ఈవో కృష్ణయ్య, వైస్ ఎంపీపీ నరసింహులు, ఆలయ అభివృద్ధి నిర్వాహకులు అనంతశర్మ, ఆలయ పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో శనివారము రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు షాకీర్ భాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు ఎంతోమంది గుండెకు సంబందించిన వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నది. అలాంటి పేదవారి కోసం అనంతపురం లోని కిమ్స్ సవేరా హాస్పిటల్ సహాయ సహకారాలతో ఉచిత గుండె పరీక్ష శిబిరం ఏర్పాటు చేశామన్నారు రోటరీ క్లబ్ కార్యదర్శి కిషోర్, సభ్యులు బాలు, అనిల్, ఇస్మాయిల్, రమేష్, సురేష్, రంగనాయకులు, మహబూబ్ సాహెబ్, ఓగేటి రంజిత్, పీవీ సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

సంక్రాంతికి జిల్లా వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ప్రసన్నాయపల్లి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 13, 14, 15 తేదీల్లో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వాలీబాల్ పోటీలను ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయనగర్ సమీపంలోని వినయ్ కుమార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించానున్నామని నిర్వాహకులు శనివారం తెలిపారు. పోటీలలో పాల్గొనాలనుకునే ఉమ్మడి అనంతపురం జిల్లాల ఈనెల 10వ తేదీ సాయంత్రం 8 గంటలలోపు టీం లిస్టులతో క్రీడాకారుల ఆధార్ కార్డులతో సహా టీమ్ లీడర్లు హాజరై నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీ ఫీజు రూ.1000 ఉంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ. 25 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ. 5 వేలు, నాలుగో బహుమతి రూ. 3 వేలు అందజేస్తామన్నారు. రొటేషన్ పద్ధతి ద్వారా క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఎంపైర్లదే తుది నిర్ణయమని, ఆ నిర్ణయంపై క్రీడాకారులు ఎవరైనా వ్యతిరేకిస్తే వారి జట్టును టోర్నమెంట్ నుంచి తొలగిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం కింది నంబర్లను సంప్రదించండి. సురేష్ :8309222598, నాగిరెడ్డి: 89191 74651, భాస్కర్: 73308 80792 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-గుంతకల్లు : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో గుంతకల్లు పరిసర ప్రాంతంలో కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం సెబ్ సీఐ మహేష్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత

గుంతకల్లుకు చెం దిన ఇమామ్ కరా ్టక మద్యం రవాణా చేస్తూ పట్టుబడ్డాడని అతని వద్ద నుండి రెండు బాక్సులు 192 టెట్రా ప్యాకెట్లు కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.ఈ దాడులలో సిబ్బంది రంగా,వీరారెడ్డి,సురేష్ పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని రాంపురం పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి సవిత మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు కార్యకర్తలు ఉద్దేశించి గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి మనలో ఉన్న విభేదాలను విడనాడి పార్టీ కోసం అందరూ అంకితభావంతో పనిచేస్తూ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉన్నదని, ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి నాయకుడుగా మా వంతు సహాయం చేస్తామని సవిత తెలిపారు. అందరూ సమైక్యరాగంతో కృషి చేస్తామని, గతంలో రాంపురం పంచాయతీకి ఎనలేని మెజార్టీ తెలుగు దేశానికి వచ్చిందని, వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సర్పంచ్ను, ఎంపీటీసీని, అందరి కృషితో గెలవగలిగామని ఇదే కృషి పట్టుదల కలిగి ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశాన్ని చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-రొళ్ల: ఎలాంటి అనుమతులు లేకుండా మండల కేంద్రంలో వర్తకులు వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పని సత్యసాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ టస్లీమ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాపార కేంద్రాలు సూపర్ మార్కెట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారదారులు కాలం చెల్లిన వస్తువులను అమ్మకాలు జరపరాదని, ఒకవేళ జరిపినట్లు మా దృష్టికి వస్తే అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని, షాపులను సీజ్ చేస్తామని వ్యాపారదారులకు తెలియజేశారు. అదేవిధంగా మడకశిర రోడ్డులో ఉన్న మారుతి సూపర్ మార్కెట్ నడిపేందుకు ఎలాంటి అనుమతులు లేనందున ఆ షాపు యజమానికి నోటీసులు అందించామని తెలిపారు. వెంటనే ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని షాపు నిర్వహించాలన్నారు. లేనియెడల సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నూతనంగా వ్యాపారాలు నిర్వహించేవారు, ప్రభుత్వం నుండి అనుమతులు తప్పకుండా పొందాలని ప్రజలకు సూచించారు. అనంతరం మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం అన్నం, సాంబారు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత లేకుండా వస్తువులను తీసుకువచ్చి విద్యార్థులకు వడ్డించరాదన్నారు. అలాంటి వస్తువులను ఏజెన్సీకి తిరిగి పంపించాలని ప్రిన్సిపాల్ సుజాతకు సూచించారు.

బాధితురాలికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు రొద్దం మండలం సాని పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతి పరురాలు బోయ ఆదేమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆసుపత్రికి వెళ్లడానికి వైద్యం ఖర్చులకోసం ఆర్థిక సహాయాన్ని అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత. ఆమెతో వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికై సమావేశం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా దెబ్బతిన్న రామాలయ పునర్నిర్మాణం కోసం నేడు సమావేశం ఏర్పాటు చేయడమైనది గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా రామాలయం దెబ్బతిని అభివృద్ధికి నోచుకోలేదని తిరిగి పునర్ నిర్మించడానికి గ్రామస్తులు , గ్రామ పెద్దలతో కలిసి ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి రామాలయ అభివృద్ధికి సలహాలు సూచనలు అందజేసి గ్రామ అభివృద్ధి తో పాటు, రామాలయ గుడి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.

బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక బాబాయ్ స్వామి దర్గా 750 గంధం మహోత్సవ సందర్భంగా పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాల్లోని వివిధ పాఠశాల విద్యార్థులకు దర్గా పీఠాధిపతులు నిర్వాహకులు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ కార్తిక్ మరియు డి.ఎస్.పి హుస్సేన్ పీరా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు ఐక్యతకు ఎంతో మంచిదని, ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా కలిగి ఉంటారని, చదువుతోపాటుగా ఎంతో ముఖ్యమైనవి ఆటల పోటీలను వారు తెలిపారు. బహుమతులను పీఠాధిపతి తాజ్ బాబా కుమారులు సలావుద్దీన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - అగళి : జాతీయ రహదారి పైన శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతిచెందిన తిమ్మేగౌడ్ గోవిందప్ప కుటుంబాలకు రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని జడ్పీటీసీ ఉమేష్ ప్రకటించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆ రెండు కుటుంబాలను అదుకోవాలని జడ్పిటిసి రమేష్ డిమాండ్ చేశారు.

జీవో నెం 1 రద్దు చేయాలిత

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో శనివారం ప్రజల గొంతులు నొక్కే జీఓను రద్దు చేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ఆద్వర్యంలో చిలమత్తూరు అంబేద్కర్ సర్కిల్ లో జీఓ నెం1, ప్రతులను దహణం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్టంలో రోడ్ షోలు,ర్యాలీలు నియంత్రించేందుకు జారీ చేసిన జీవో నెంబర్ 1 ను తక్షణ మే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 1 పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా నాయకులు గోవింద రెడ్డి, మండల కార్యదర్శి జయ చంద్రారెడ్డి, నరసింహప్ప, సిపిఎం నాయకులు, ప్రవీణ్ కుమార్, మండల నాయకులు లక్ష్మినారాయణ, రామచంద్ర, మంజు, నారాయణప్ప, పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని సత్య సాయి డిగ్రీ కళాశాలలో సత్యసాయి మానవతా విలువలతో కూడిన శ్రీ సత్య సాయి విద్యా విధానం యొక్క విశిష్టతను కళాశాలల ప్రిన్సిపాల్ , విద్యార్థులకు స్వామి వారి యొక్క సత్య ధర్మ శాంతి ప్రేమను గురించి తెలియ జేసినారు. వ్యాసరచన పోటీల్లో శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ., ద్వితీయ ,తృతీయ , సర్టిఫికెట్స్ జ్ఞాపికలు మరియు పరీక్షలొ పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ పెన్నులు స్వామివారి చిన్న పోటులు సత్య సాయి జిల్లా బాల వికాస్ కార్యదర్శి రాజేంద్ర ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగినది. కిరణ్ , పెనుకొండ సమితి కన్వీనర్ శంకర , ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కృష్ణ ఇస్లాపురం కన్వీనర్ శ్రీహరి, రంగనాథ్ ,ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, పార్వతమ్మ, సాయి లక్ష్మి , ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నరు.

అంతర్ జిల్లా పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అంతర్ జిల్లా అండర్ 14 ఫుట్బాల్ విభాగంలో పట్టణంలోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐశ్వర్య ఎంపిక కావడం జరిగిందని హెచ్ఎం లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. గత నెల డిసెంబర్ 23న ఆర్డిటిలో ఈ క్రీడలు జరగడంతో, జనవరిలో 20 నుంచి 22 వరకు తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్చార్జ్ నాయకులు బాలిరెడ్డి ,పాఠశాల చైర్మన్ సోమశేఖర్, హెచ్ఎం తో పాటు, పిఈటీ. వీర, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా హాకీ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: శ్రీ సత్య సాయి జిల్లా జూనియర్ బాలుర సీనియర్ మహిళల హాకీ జట్టు ఎంపికలు సోమవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నిర్వహిస్తున్నట్లు ఏపీ హాకీ ఉపాధ్యక్షుడు బంధనాథం సూర్యప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ జూనియర్ బాలుర విభాగంలో 1-1-2003 తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులని, ఆసక్తిగల క్రీడాకారులు ఎంపికకు హాజరు కావాలని తెలిపారు. ఇక్కడ ఎంపికైన బాల బాలికల జట్టు నంద్యాలలో ఈనెల 14వ తేదీ నుండి మూడు రోజులపాటు జరగబోవు 13వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. అదేవిధంగా మహిళల జట్టు ఈనెల 11వ తేదీ నుండి మూడు రోజులపాటు ఏలూరులో జరగబోవు 13వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కూడా పాల్గొనవచ్చునని తెలిపారు.

చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: వ్యవసాయ రంగం యొక్క చట్టాలను అమలు పరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రైతాంగాన్ని అభివృద్ధి పరచడంలో నిరాశే మిగులుతోందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో వ్యవసాయ పంపు సెట్లు మీటర్లను బిగించడం వ్యతిరేకిస్తూ, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి. రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్, కాటమయ్య, సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, టిడిపి జిల్లా నాయకులు పురుషోత్తం గౌడ్ ను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలలో భాగంగా దేశవ్యాప్తంగా పంపు సెట్లకు మీటర్లు బిగించాలన్న జీఓ లను రైతుల యొక్క కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం కలిగించే ఈ మీటర్లు బిగించే సాహసాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేయలేదని, బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూడా మీటర్లు బిగించడానికి సాహసం లేదన్నారు. ప్రధానమంత్రి మోడీకి తలవగ్గిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీటర్లు బిగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తుండడం సరి అయినది కాదని తెలిపారు. ఏపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, రైతులకు ఒరిగింది ఏమీ లేదని తెలిపారు. ప్రభుత్వాలు మోసపూరిత ప్రకటనలతో, మాటల గారడీలతో రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవలే అకాల వర్షాల వలన అనేక పంటలను నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు ఇంతవరకు చేపట్టడం లేదని, పండిన పంటకు గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని నియమ నిబంధనలతో కూడిన బ్యాంకు వారు ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నారని వీటన్నింటికీ ప్రధానమైన కారణం ప్రభుత్వ విధానాలే అని ఆయన తెలిపారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనలను తక్షణమే విరమించుకోవాలని తెలిపారు. లేనియెడల రైతు సంఘాలు అఖిలపక్ష, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో కలిపి ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. దేశంలో వ్యవసాయ రంగం అత్యున్నత ప్రాధాన్యత ఉన్నా కూడా, రైతుల బాగోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న రైతుల జీవన స్థితి గతులు మారలేదని మండిపడ్డారు. రైతులు బాగుంటేనే, దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. రైతులకు మద్దతు ఇచ్చే ప్రభుత్వాలే, సమస్యలను పరిష్కారం చేస్తాయని తెలిపారు. కల్తీ ఎరువులతో రైతులు లక్షల్లో నష్టపోతున్నారని, రైతుల రుణమాఫీ విషయంలో కూడా నష్టపోతున్నారని, రైతులకు ఐక్యత లేకున్న ,ఆలోచించే శక్తి ఉందని తెలిపారు. రైతాంగ పోరాటమునకు బలోపితం చేయాలని పిలుపునిచ్చారు. రైతు చట్టాలను అమలు పరిచేంతవరకు మా పోరాటాలు ఆగవని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ, టిడిపి జిల్లా నాయకులు పురుషోత్తం గౌడ్, సిపిఎం కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి బెస్త శ్రీనివాసులు,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీరాములు, మండల అధ్యక్షులు మారుతీ, ప్రసాద్ నాయుడు, చీమల రామాంజి, బిఎస్పి నాయకులు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో సామాన్యుడు బతకలేని దుస్థితి

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరిగాయని సామాన్యులు ఏమీ కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ హక్కులను కాల వాస్తు ప్రతిపక్షాలు ర్యాలీలు సభలు నిర్వహించకుండా అర్ధరాత్రి జీవోలు తెస్తున్నారన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన కర్మ వదలాలంటే తిరిగి టిడిపికి అధికారం రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ దుష్ట పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి కి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, నాయకులు సామకోటి ఆదినారాయణ, దయ్యాల ఉమాపతి, రాజప్ప, గంగాద్రి, జయప్రకాష్, బేకరీ నాయుడు, మాల మనోహర్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వ్యక్తిని కాపాడిన రైల్వే పోలీసులు

విశాలాంధ్ర-ధర్మారం టౌన్: పట్టణంలోని లోని కోట సచివాలయ అడ్మిన్ కార్యదర్శి గణేష్ మణికంఠ శనివారం ఉదయం 10:30 గంటల సమయంలో ధర్మవరం రైల్వే స్టేషన్ ట్రాక్ రోడ్ నెంబర్ 4 లో హిందూపూర్ నుండి వస్తున్న గూడ్స్ రైలు ముందు ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉండగా, అటువైపు విధులలో ఉన్న ఆర్పిఎఫ్ ఏఎస్ఐ యాదయ్య ,జి ఆర్ పి కానిస్టేబుల్ చంద్ర, జీఆర్పీ మహిళా పోలీసులు రేవతి ,అనిత ఆ దృశ్యాన్ని చూచి వెనువెంటనే ఆ వ్యక్తిని కాపాడారు. అనంతరం ఆర్పీఎఫ్ఐ బోయ కుమార్ ముందు హాజరు పరిచి, తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి, వారి సమక్షంలో తగిన కౌన్సిలింగ్ ను ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. మా కుమారుడైన గణేష్ మణికంఠను సకాలంలో రైల్వే పోలీసులు స్పందించి ప్రాణాన్ని కాపాడడం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని సుదర్శన్ కాంప్లెక్స్ పక్కనగల మున్సిపల్ కాంప్లెక్స్ లోని నేత్రాలయ ఐ క్లినిక్ ఎన్టీఆర్ సర్కిల్లో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి, కడప వారిచే ఉచిత ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నేత్రాలయ ఐ క్లినిక్ అధినేత శ్రీకాంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా కంటి ప్లాస్టిక్ సర్జరీ, చిన్న పిల్లలకు కంటి ఆపరేషన్లు, కంటి నరములకు చికిత్స, కాంటాక్ట్ లెన్స్ కూడా చేయబడునని తెలిపారు. కావున పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

చేనేత క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్ను పట్టణంలోని కదిరి గేటు నేతన్న విగ్రహం వద్ద శనివారం చేనేత జౌళి శాఖ ఏడి రమేష్ బాబు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏడి మాట్లాడుతూ చేనేత కార్మికులందరికీ తొలిత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా చేనేత కార్మికులు మార్కెట్ కు అనుగుణంగా ఆధునిక డిజైన్లు చేయడం ద్వారా మరమగ్గాల ద్వారా ఎదురయ్యే పోటీలు కూడా అధికమించాలని వారు తెలిపారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు మైక్రో ఫైనాన్స్ కంపెనీలను ఆశ్రయించకుండా ముద్ర రుణాలను అర్హులందరికీ బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం జింక చలపతి మాట్లాడుతూ ధర్మవరంలో మరమగ్గాలు అనుమతించవద్దని కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా ప్రయోజనం లేదని, దీంతో చేనేత కార్మికులు నిరాశగా తమ బ్రతుకులను వెళ్ళగొట్టుతున్నారని తెలిపారు. ముడి పట్టు ధరలు అధికంగా ఉండడం నేసిన చీరకు గిట్టుబాటు ధర లేక అయోమయ పరిస్థితుల్లో నేటి చేనేత కార్మికులు ఉన్నారని తెలిపారు. చేనేత రిజర్వేషన్ చట్టమును ప్రభుత్వము, అధికారులు అమలు చేసినప్పుడే చేనేత కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, బాల రంగయ్య, శ్రీనివాసులు, శ్రీధర్, వీరనారప్ప, సురేష్, నారాయణస్వామి తోపాటు అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేయడం హేయమైన చర్య

విశాలాంధ్ర-చిలమత్తూరు: కావలిలో దళితులపై దాడులు చేయడం హేమమైన చర్య అంటూ శనివారం మండల కేంద్రంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బేకరీ గంగాధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కావలిలో ఎస్సీ కులానికి చెందిన వ్యక్తులు పై హత్యలకు పాల్పడిన వారిని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ వైసీపి, అసమర్థ ప్రభుత్వం లో దళితులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు, ఎస్సీ కార్పోరేషన్ లకు సంభంధిన నిధులను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. దళితుల పై జరుగుతున్న దాడులు ఇప్పటికైనా ఆపకపోతే భవిష్యత్తులో దళిత పోరాటాలను ఉదృతం చేస్తామని, దళితుల హత్యకాండను నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన తలపెట్టిన ఛలో కావలి కార్యాక్రమాన్ని ప్రతి దళిత సోదరులు విజయవంతం చేయాలని బేకరి గంగాధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి ఎస్సీ సెల్ నాయకులు ఆటో సజ్జప్ప, నారాయణప్ప, రామాంజి, నంజుండ, రాజు, కదిరప్ప, వెంకటేశులు, నాయకులు నందీశప్ప,రజనీ కుమార్, అశ్వర్థప్ప, రామప్ప, నారాయణప్ప, విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గోన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - అగళి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగళి మండలానికి 148 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం 5381 మంది లబ్ధిదారులకు గాను 1కోటి 47లక్షలు పై చిలుకు ప్రతి నెల అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. టిడిపి హయాంలో పెన్షన్ రావాలంటే ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి స్థానం లో కొత్తగా పెన్షన్ మంజూరు చేసేవారన్నారు. ప్రస్తుతం అలా కాకుండా అర్హత ఉండి ప్రతి ఒక్క లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు వస్తాయని, ప్రతి నెల ఒకటవ తారీకు తప్పకుండా గ్రామ వాలంటీర్లు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని సందర్భంగా తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, మండల పార్టీ కన్వీనర్ మహేంద్ర, మండల ఇన్చార్జి శివన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బీదురమ్మచంద్రప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, బీసీ సెల్ నాయకుడు సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు, డీలర్ కాంతరాజు, సర్పంచులు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, సన్నమ్మ రంగప్ప, కృష్ణప్ప, మంజుల నటరాజ్, సరస్వతి వెంకటస్వామి, శివకుమార్, నాయకులు సతీష్ , సురేష్, సదానంద, ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండ పంచాయతీలో నూతనంగా 12 పెన్షన్లు మంజూరు కాగా అర్హులకు సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకరప్ప, సచివాల య సిబ్బంది, సచివాలయ కోఆర్డినేటర్ మల్లికార్జున పాల్గొన్నారు.

స్పందించిన ఎక్సైజ్ కమిషనర్

విశాలాంధ్ర - హిందూపురం : నిజమైన కల్లుగీత కార్మికులకు న్యాయం జరపాలని, రసాయనాల ద్వారా తయారు చేసి అమ్ముతున్నారని, అటువంటి వారిపైన మాత్రమే చర్యలు తీసుకోవాలని, వారం నుండి చేస్తున్నటువంటి ప్రజా పోరాటంపై ఎక్సైజ్ కమిషనర్ కు వివరాలు తెలపగా, దీనికి సానుకూలంగా స్పందించినట్లు హిందూపురం అభివృద్ధి వేదిక కన్వీనర్ వినోద్ కుమార్ తెలిపారు. న్యాయం జరగకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉదృతంచేస్తామన్నారు.